19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## పెద్దపెల్లి వ్యవసాయ మార్కెట్‌లో దారుణ హత్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి)ఏప్రిల్ 28 :** వ్యవసాయ మార్కెట్లో దారుణ హత్య జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పొలం కుమార్ ను ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు.సమాచారం అందుకున్న పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడితో పాటు ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.



# ఇసుక మాఫియా హాల్..చల్

- మండలంలో పెచ్చుమీరుతున్న ఇసుక స్మగ్లర్లు
- నిబంధనలకు విరుద్ధంగా వీడిసిల వేలం పాటలు
- ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో చెలరేగుతున్న వైనం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 28:** మెట్ పల్లి మండలంలో ఇసుక మాఫీయా స్మగ్లర్లు హల్..చల్ చేస్తున్నారు.ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక పై ఉక్కుపాదం మోపగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు టెండర్ల ద్వారా ఇసుకను దక్కించుకొని నాయకుల అండదండలతో అధికారుల కనుస న్నలలో ఇసుక మాఫియాను చెలరేపుతున్నారు.మెట్ పల్లీ మండలంలోనీ ఆత్మనగర్,ఆత్మకూర్ వాగు పరిధిలో నుంచి -2లో



### అధిష్టానం ఏ బాధ్యతలు

## అప్పగించినా సమర్ధవంతంగా సేవలందిస్తా

- ప్రజాసేవయే ముఖ్యం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**చురకలు విలేఖరి, కరీంనగర్ ఏప్రిల్ 28 :** ప్రజాసేవయే తన ప్రధాన లక్ష్యమని, తనకు పదవులు, డబ్బులపై ఏమాత్రం మోజు లేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. అధిష్టానం తనకు ఏ బాధ్యత అప్పగించినా సమర్థవంతంగా అధిష్టానానికి వీర విధేయుడుగా పని చేస్తానని పేర్కొన్నారు. తనకు పదవుల పై డబ్బులపై ఏమాత్రం మోజు లేదని, కరీంనగర్ ప్రజలే తన కుటుంబమని, తండ్రి జగపతిరావు ప్రజలకు సేవ చేయాలని చేసిన సూచనలు తూచా తప్పకుండా పాటిస్తానని వెల్లడించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని డీసీసీ కార్యాలయం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహాక సమావేశానికి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ పూర్వము తన తాత కేశవరావు కరీంనగర్ డిసిసి అధ్యక్షుడిగా పని చేశారని, అదేవిధంగా మా నాన్న జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారని 2లో

## భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు

- చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 28 :** వీణవంక మండల పరిధిలోని చల్లూరు రైతు వేదిక లోసోమవారం భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్ని మాట్లాడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి భూ భారతి కొత్త చట్టం ద్వారా భూ సమస్యలు తొందరగా పరిష్కారాలు అవుతాయని భూ యాజమాన్యులకు ఈ చట్టం ద్వారా భూ సమస్యలు ఉండవని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు భూ సమస్యలు నేరుగా తెలుసుకునే విధంగా చట్టం రూపొందినన్నారు.

**చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

వీణవంక మండలం చల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడి ఓపి రికార్డును తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చిన కారణాన్ని తెలుసుకున్నారు. ఫిమేల్ వార్డు సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీతో మాట్లాడారు. సాధారణ ప్రసవం గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్ లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. బిపి, 2లో

## పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతం గా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 28 :** బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు పులి మురళి గౌడ్ ప్రమాదవశాత్తు ఆదివారం తాటి చెట్టుపై నుండి పడి గాయపడగా ఆయనను సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట డా.మహేష్ రెడ్డి, నాయకులు గిరి నాగభూషణం , అడువల లక్ష్మణ్,నారపాక రమేష్, సుధాకర్, హరీష్,ప్రభాకర్, నాగెల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## మాజీ మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి వారి పంచాహ్నిక ధ్వజారోహణ తిరుకళ్యాణ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను వేద పండితులు శ్రీమాన్ నంబి వేణు గోపాల స్వామి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి అందజేశారు. ఈమేరకు వేణుగోపాలస్వామి జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కలిసి ఈ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## నూతన కార్యవర్గ నియామకం

**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 28 :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్సీ ) జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల అధ్యక్షులు గా చీర్నవేని శ్రీనువాస్, మండల ప్రధాన కార్యదర్శి గా చిక్రం మారుతి, ఉపాధ్యక్షులుగా గంగాధరి పూర్ణచందర్ గౌడ్, ప్రచార కర్యదర్శి గా రామకిష్టు గంగాధర్, కోశాధికారి యుయ్యాల కిషన్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ సమక్షంలో బీరుపూర్ మండల కార్యవర్గ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి కోలా రాజేశం గౌడ్, జగిత్యాల రూరల్ ప్రధాన కార్యదర్శి మ్యాన్ మధు తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఏ బాధ్యతలు

**మొదటి పేజీ తరువాయి...** గుర్తు చేశారు. వారు పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తన తండ్రి జగపతిరావు చేసిన అభివృద్ధి కరీంనగర్ నియోజకవర్గంలో ఏ మూలకు వెళ్లినా కనిపిస్తుందని తెలిపారు. తన తండ్రి జగపతిరావు ఆశయ సాధన మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని, కరీంనగర్ ప్రజలకు సేవలు అందిస్తున్నానని చెప్పారు. తన తండ్రి జగపతిరావు సూచనల మేరకు కరీంనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానము ముఖ్య నేతల ఆదేశాలను తూచ తప్పకుండా పాటించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించాలని పిలుపునిచ్చారు. అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు అహర్నిశలు కృషి చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ అభ్యర్థులను గెలిపించి అధిష్టానానికి బహుమతి ఇవ్వాలని కోరారు. తన తండ్రి జగపతిరావు కరీంనగర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచారని తెలిపారు. ఇది తమ కుటుంబానికి దేవుడు ఇచ్చిన వరమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# వైద్యపరంగా పేదలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 28 :** వైద్యపరంగా పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్.ఎం.డీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలానికి 13వ విడుతలో 48 మందికి రూ. 12 లక్షల 42 వేలు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, సుధగోని లక్ష్మినారాయణగౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, బూదారపు శ్రీనివాస్, ఎస్.కొండల రావు, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, దావు సంపత్ రెడ్డి, దొంత శ్రీనివాస్, చెన్నబోయిన రవి, కంది లక్ష్మినారాయణ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, కాసర్ల సంపతి వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుకమాఫియా హల్..చల్

**మొదటి పేజీ తరువాయి....**
అక్రమార్కులు నిత్యం ట్రాక్టర్లలో ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తు లక్షల్లో డబ్బును సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా బహిరంగంగా జరుగుతున్న జిల్లా నుంచి మండలం వరకు అధికారులు కన్నెత్తి చూడకపోవడం కలెక్టర్ ఆదేశాలు సైతం లెక్కచేయక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. నాయకుల అండదండలతో ఈ అక్రమ ఇసుక మాఫియాకు తెరలేపారంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వాగులో ఇసుకకు ఎక్కువ డిమాండ్ పెరగడంతో అదే అదునుగా భావించిన అక్రమార్కులు టెండర్ల ద్వారా ఇసుకను దక్కించుకొని పట్టణాల నుండి ట్రాక్టర్లను తెపించి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్న అధికారులు చూసిచూడనట్లు ఉండటం శోచనీయం. అడ్డుకుంటే బెదిరింపులు, దాడులకు సిద్ధం.. వాగు పరివాహకప్రాంతాలలో తెల్లబంగారం లాంటి ఇసుకకు డిమాండ్ పెరగడంతో యదేచ్ఛగా రవాణా సాగుతుంది. ఈ అక్రమ ఇసుక గురించి ఆరా తీసి అడ్డుకున్న వారిపై అక్రమార్కులు బెదిరింపులు,దాడులకు కూడా వెనుకాడబోమని మాట్లాడినట్లు విశ్వసనీయ సమాచారం. నిజానికి స్థానిక అవసరాలకు,ప్రభుత్వ పనులకు కొంతమేరకు ఇసుక తరలిస్తున్నా...నిత్యం వచ్చే ట్రాక్టర్లకు రాత్రిలో జేసీబీతో కూడా ఇసుకను తీసి పొరుగు పట్టణ గ్రామీణ ప్రాంతాలకు తరలించినట్లు మండల గ్రామ ప్రజలు గుసగుసలడుతున్నారు. టెండర్లు దక్కించుకున్న ఇసుక మాఫియా ముందుగానే సంబధిత అధికారులకు ముడుపులు అప్పజెపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరి ఇంత పెద్దఎత్తున నడుస్తున్న ఇసుకను ఆడుకున్న వారిపై బెదిరింపులు,దాడులకు పాల్పడితే పోలీస్ యంత్రాంగం ఏ విధంగా చర్యలు తీసుకుంటారో అని ప్రజలకు ప్రశ్నార్థకంగా మారుతోంది. కలెక్టర్ ఆదేశాలు సైతం లెక్కచేయని వైనం.. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ అక్రమ ఇసుక రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నప్పటికీ అక్రమార్కులు ఆగడం లేదు. అధికారుల కండ్లుకప్పి అక్రమ ఇసుక రవాణాకు తెర లేపుతున్నారు అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబధిత అధికారులు మండలంలో పెచ్చుమీరుతున్న ఇసుక స్మగ్లర్లను అడ్డుకొని ప్రజలకు మద్దతుగా నిలుస్తారో లేదా ఇసుక స్మగ్లర్లకు వత్తాసు పలుకుతారో వేచి చూద్దాం.

## భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు

**మొదటి పేజీ తరువాయి...** షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. టెలివిజన్లో అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ వెంట పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ సుచిత్ర ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన..**
వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం, ప్యాడి క్లీనర్ పనితీరును పరిశీలించారు. ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలు ధాన్యాలను వేరువేరు కల్లాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రమేష్ బాబు, తహసీల్దార్ శ్రీనివాస్ ,డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

# భూ భారతితో రైతులకు మేలు



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 28 :** తెలంగాణ ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుందని జిలా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో గల ఎస్. ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భూభారతి చట్టంలో పెండింగ్లో ఉన్న సాదా బైనామ మోటివేషన్ రిజిస్ట్రేషన్ విరాసత్ వివిధ రకాల పెండింగ్ పనుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. రైతులు తమ భూములను ఆన్లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు. భూ భారతి ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలను అవగాహన కల్పించారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎండపల్లి ఇంచార్జ్ తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో మార్కెట్ ఏఎంసీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# "గంగనాల"కు గడ్డుకాలమే ..?

**-శిథిలావస్తలో చక్కల గండి తూం**
**-ఆయకట్టు క్రింద 4 వేల ఎకరాలకు సాగు నీరు**
**-కేజిలతో రైతులకు తప్పని శ్రమదానం**
**-వేసవిలో పనులు ప్రారంభం చేయ్యాలని రైతుల వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (28) :** నిత్యం జలకళ తో ఉండే గంగనాల కు గడ్డుకాలం తప్పెట్టు లేదు. మెదటీ గలమ చెక్కల గండి ధ్వసం అయ్యి నిరు దిగువకు పోయే పరిస్థితి నెలకొంది. పట్టించుకోని మరమ్మతులు చేపట్టకపోతే.9 గ్రామల లోని గంగనాల అయకట్టు 4 వేల ఎకరాల సాగు కష్టాకాలమే.గోదావరి జలాలతో బీడు భూములను సస్య శ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959 లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారు లోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు, 2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి)ని నిర్మించారు.ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఆరుగ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంతరం నిండుకుండలా తొణికిస లాడుతూ ఆయ కట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టు ప్రసిద్ధిగాంచింది. అయితే మూడు, నాలుగేండ్లుగా వర్షపాతం ఎక్కువ గా నీరు వచ్చిన స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నిరు పొయి గోదావరీ నదిలోకీ చేరుతుంది. ఇటీవల భారీ వర్షాలు కురువడం, గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపించిన ఖరీఫ్ ,రభి మంచి పంటలు పండగా రైతులు అనదోత్సవంలో మునిగారు.గంగనాల అయాకట్టు ప్రదాన తుం చక్కలగండి పగుళ్లు తెలి తలుపులు తుప్పు పట్టాయి. దింతో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 సంఘం లకు చెందిన సభ్యులు తలపులు వద్ద ఇసక బస్తాలు వేసి పంటలు పండిచు కున్నారు.గతంలో రైతులు ఎగువన ఉన్న మైసమ్మ ముల, తునికీ దోరం వద్ద రాతిగోడ, గడ్డీ తో గంగనాల ప్రాజెక్ట్ కు నిరు తెచ్చె పనీలో శ్రమదానం చేశారు. అంతె కాక గంగనాలప్రాజెక్ట్ తలుపు తుప్పు పట్టి పైకి లేవలేని స్థితిలో ఉడటం,సంబధిత నిటిపారుదల అధికారులు పర్యవేక్షణ లేక పోవటం ఓ వైపు రైతుల పాలిట శాపంగా మారింది. జగిత్యాల జిల్లా ములరాంపుర్-నిర్మల్ జిల్లా పోన్ కల్ గ్రామ శివారు లో నిర్మించిన సదరు మాటు బ్యారేజీ నిర్మణ కాంట్రాక్టు దారులు గంగనాల మాటుకాలువకు వచ్చే పాయ లో రాల్లు చదును చేయటం తో అయకట్టు క్రింద ఉన్న ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తి, యామపుర్, ఫకిర్ కోండపుర్,మల్లపుర్ మండలం లోనీ నడీకుట,మెగిలిపెట్, ఓబులపుర్,సంగెం శ్రీరాం పుర్,దామరాస్ పెళ్ళి,వాల్గోండ అయకట్టుకు నిరు అందటం కష్టం గా మారీంది రైతులు విడుతల వారిగా గంగనాల కు నిరుతెచ్చె యత్నం చేయక తప్పటం లేదు.సంబదిత శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి అయకట్టు ఇక్కట్లు తిర్చాలని అయకట్టు రైతులు కోరుతున్నారు.

**చెక్కలగండి మరమ్మతులకు అంఛనాలు వేశాం**

**సాజిద్ ...చిన్ననిటీ పారుదల ఎఇ ఇబ్రహింపట్నం**

గంగనాల మాట కాలువను ఎప్పటికప్పుడు పరిశిలిస్తున్నాం రైతులు, అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో చెక్కల గండీని పరిశీలించాం రుపాయలు 17 లక్షల 25 వేలతో అంచన విలువ ను సిద్ధం చేసి డివిజన్ అదికారి కీ పంపిచాం టెండర్లు వస్తె పనులు జరుతాయి.అయకట్టు కు లికేజి లేకుండా పంటలకు నిరు వస్తుంది.

**ఇసక బస్తాలు వేసి వేసంగి పంట పండిచుకున్నాం**

**ఎడిపెళ్ళి గంగారెడ్డి...అభివృద్ధి కమిటీ చైర్మన్ వేములకుర్తి**

గంగనాల అయకట్టు క్రింద నే అదిక సంఖ్య రైతుల పొలాలు ఉన్నాయి. చెక్కల గండి వద్ద తుం ధ్వంసమైంది నీరు క్రింద కు పోకుండా ఇసక బస్తాలు వేసుకుని పంటల ను పండించుకున్నాం. ప్రతి సవత్సరం గంగనాల ప్రాజెక్ట్ కు సంఘల వారిగా వెళ్ళి పంటలకు నిరు తెచ్చె ప్రయత్నం చేస్తున్నం.మరమ్మతులు చేపట్టాలి.



## పహల్గాం మృతులకు ఘన నివాళ్లు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం టీజీఈజేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబుల ఆధ్వర్యంలో ఉద్యోగులు జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో ఉగ్రవాదుల దాడి లో చనిపోయిన భారతీయుల కు కొవ్వొతులతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ భారతీయులపై ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని, ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచైర్మన్ ఎండీ. వకీల్, ఏఓ షాదబ్ హకీమ్, తహసీల్దార్ కిషన్, డిఏసిడిఓ రాజ్ కుమార్, కో చైర్మన్లు చంద్రయ్య, ఏ.శ్రీనివాస్, ఎన్నం రామ్ రెడ్డి, హరి అశోక్ కుమార్, తుంగూరి సురేష్, గంగ నర్సయ్య, రామ్ చంద్రం, మహేష్, కో కన్వీనర్లు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, వేణు, భైరం హరి కిరణ్, నరేందర్, గవర్దన్, రవీందర్, సంతోష్, ఫైనాన్స్ సెక్రటరీ సాహెద్ బాబు, జాయింట్ సెక్రెటరీలు మహమూద్,రవీందర్, సుగుణకర్, రాజేందర్, రాజేశం, విశ్వనాథం, రవి కుమార్, సంపత్, యాకుబ్, నారాయణ, అరుణ, రాజేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రవీంద్ర అభ్యాస పాఠశాలలకు గుర్తింపు ఇవ్వద్దు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వద్దని స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి రాముకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని ఇటీవల కాలంలో నూతన పాఠశాల ప్రారంభానికి దరఖాస్తు చేసుకున్నటు వంటి అభ్యాస మరియు రవీంద్ర పాఠశాలలు తప్పుడు ధృవపత్రాలు అందించారని ఏఐఎస్ఎఫ్ దృష్టికి వచ్చిందని సరైన బిల్డింగు, గదులు ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, ప్లే గ్రౌండ్ కనీస మౌలిక సదుపాయాలకు అనుగుణంగా బిల్డింగులు లేవని కనీసం పిల్లలకు అసెంబ్లీ సమయంలో ప్రార్థన చేయడానికి కూడా స్థలం లేదన్నారు. కనీసం మోటర్ సైకిల్ కూడా వెళ్లడానికి అనుకూలంగా లేదని, అక్కడ రద్దీగా ఉంటుందని, ట్రాఫిక్ సమస్య హాస్పిటల్ బిల్డింగు పక్కనే ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే కనీసం అగ్నిమాపక యంత్ర వాహనం వచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అనుమతుల విషయంలో వ్యవహరించాలని,తక్షణమే అనుమతులను ఆపాలని ఇవ్వకూడదని ప్రధానంగా ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకం కాదు విద్యా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నా పాఠశాలలకు ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకమని ఈ సందర్భం గా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్రమాలిక్, జిల్లా సమితి సభ్యులు అరవింద్, నవీన్, సులేమాన్, దిల్షాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఏప్రిల్ 28 :** మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎన్ ప్రవీణ్ కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పై నిర్మల్ జిల్లా కేంద్రానికి బదిలీ అయి వెళ్తున్నందున ఎన్ ప్రవీణ్ కుమార్ కి మున్సిపల్ కమిషనర్ మరియు అన్ని శాఖల మున్సిపల్ ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి టిపిఓ రాజేంద్రప్రసాద్ ఇంచార్జ్ సారిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ఐ అక్షయ్ జే ఓ రమేష్ సీనియర్ అకౌంటెంట్ చైతన్య ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మెప్మా టిఎంసి సోబిడి శివ మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఎస్ఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్ 28 :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు బాపు ( పిఎస్ఆర్) వివాహ వార్షికోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎస్ఆర్ అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలుక రాజు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.పి.లవ కుమార్,యాదవ సంఘం నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, జక్కుల రవికుమార్ యాదవ్, ఎలుక అంజయ్య యాదవ్, అల్లంల రాజయ్య యాదవ్,నాయకులు జాడి రాజేశం, చింతల అనిల్,మంచినీళ్ల కుమారస్వామి, జువ్వ లక్ష్మణ్, కోమటిపల్లి అఖిల్, ఆరెల్లి బాపురాజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 28 :** వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని, రవీందర్ స్వచ్ఛంద సంస్థ గొల్లపల్లి నల్ల గుట్ట ప్రాంతంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మార్వో , పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన రవీందర్ స్వచ్ఛంద సంస్థ ను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనవారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాడూరి సత్యనారాయణ,బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్, చెవులమాద్ది శ్రీనివాస్, అంకం భూమయ్య పెనాలపు అశోక్, చిర్ల గంగాధర్, వేల్పుల రాజేష్, శ్రీనివాస్,సింహాచలం సత్యనారాయణ, మహంకాళి చంద్రశేఖర్, గంగాధర్, మధుసూదన్, లక్కకుల వెంకటేష్, సంగేమ్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# కాయితి శంకర్‌కు డాక్టరేట్ అవార్డు ప్రదానం



**చురకలు విలేకరి,రాయికల్, ఏప్రిల్ 29 :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్‌కు లండన్‌లోని మెక్సికో టొలాసా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును యూనివర్సిటీ అధికారులు ఆదివారం మహారాష్ట్ర నాసిక్ రాయల్ హెూటల్ లో అందించి ఘనంగా సత్కరించారు కాయితి శంకర్ పాత్రికేయునిగా ,అంబేద్కర్ వాదిగా సమాజం లోని బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఉపాధి హామీ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం,కుల వివక్షలకు వ్యతిరేకంగా గత పది సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు చేస్తూ జగిత్యాల జిల్లా తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసినందుకు నిరుపేద సమాజానికి సేవలు చేసినందుకు గాను ఈ అవార్డు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డు ప్రదానం చేయడం పట్ల సమతా సైనిక్ ధళ్ నాయకులు మెట్టు దాస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డి.లింగన్న మాల,సంజయ్ స్వారే,ఉయ్యాల శోభన్,కోట శంకర్, నరేందర్, పల్లెరవి,దళిత ఉద్యోగ సంఘాల నాయకులు రాయికల్ అంబేద్కర్ సంఘం నాయకులు చెంగలి గంగాధర్,బాపురపు నర్సయ్య,గుర్రం రత్నాకర్ ,చింతకుంట సాయికుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి,నాయకులు కొండ్ర గంగాధర్,చెలిమెల మల్లేశం దామెర రాజయ్య ,బలిజ రాజారెడ్డి,చింతకుంట గంగాధర్,బొల్లం విజయ్,అంబేద్కర్ సంఘాల నాయకులు నర్సాపురం రవీందర్, మార్వాడీ సుదర్శన్,బోయిని అశోక్,ప్రమోద్ మరియు రాయికల్ ప్రెస్ క్లబ్ సభ్యులు,అధ్యక్ష,కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ జేఏసి నాయకులు తదితరులు అభినందించారు.ఈ అవార్డు అందించిన ,ఇండియా కో ఆర్డినేటర్ రమేష్ బిగాన్ కోర్ డా.కట్ట బొమ్మన్ గారికి కాయితి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు శంకులపల్లిలో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ 15వ వార్డులో రూ.85 లక్షలతో అత్యంత ఆవశ్యకం కలిగిన డ్రైనేజీ నిర్మాణం చేశామని, వార్డులో వాటర్ ట్యాంక్ ఏర్పాటుతో మంచినీటి సరఫరా చేస్తున్నామన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నిరుపేదలకు వరమని, పట్టణ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఏకకాలంలో 20 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేసిన రాష్ట్రం దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, సన్న వడ్లకు 500 బోనస్ తో రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు గోలి శ్రీనివాస్ బాల ముకుందం, తోట మల్లికార్జున్, మెప్మ ఎఓ శ్రీనివాస్, ఎఈ అనిల్, చెట్ పల్లి సుధాకర్, బోడ్ల జగదీష్, కూసరి అనిల్, కూతురు రాజేష్ పిట్ట ధర్మరాజు కత్రోజ్ గిరి,శరత్ రావు, ములసపు మహేష్, ఏనుగుల రాజు,లింగారెడ్డి,రాజు, రంగు మహేష్,రవి,రవి శంకర్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి



### -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** యాసంగి పంటలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మేడిపల్లి మండలమ్ కొండాపూర్ గ్రామం మరియు కాచారం గ్రామం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్ నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, తహసిల్దార్ వసంత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి




### -జగిత్యాల జిల్లాఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం అడిషనల్ కలెక్టర్ బిఎస్.లతతో కలిసి జిల్లా అధికారులు పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రోడ్ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని డిపార్ట్మెంట్స్ తో కలిసి పని చేయాలని కోరారు.2021 నుండి ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలను సమీక్షించారు. ఈ ఈ ఆర్ అండ్ బి అధికారులతో జిల్లాలో ప్రమాదం జరిగే లోకేషన్స్ గుర్తించి నివారణ నిర్మాణాల కోసం టెండర్లు పిలిపించినట్లు తెలిపారు.జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ కొత్త గా నిర్మాణం అయ్యే దారిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిటిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వాళ్ళని రెండో సారి పనిష్మెంట్ ఇచ్చిన తరువాత లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ బిఎస్‌లత మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ మన అందరి బాధ్యత అని, వచ్చే మీటింగ్ నాటికి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ లతో రావాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్లపై బండ్లను పెట్టి ప్రజలు ఇబ్బందులు కల్గించవద్దు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, ఏప్రిల్ 28 :** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో నేషనల్ హైవే రోడ్లపై పండ్ల బండ్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది చేస్తుండటంతో సోమవారం మున్సిపల్ అధికారులు రూ.2000 విధించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ అరటిపండ్ల బండ్లు, కరబూజ బండ్లు, జ్యూస్ పాయింట్లు రోడ్లపై ముందుకు వచ్చి బండ్లు పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందన్నారు. దుకాణంలో ఉండే వస్తువులను బయటపెట్టి ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నాయక్, మహిపాల్, లింబయ్య పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన విప్ అడ్లూరి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ధర్మపురి నియోజకవర్గంలో సిపిఆర్ గ్రాంట్ కింద పలు వంతెన పనులకు సంబంధించి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పెగడపెల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామం నుండి పందులగుట్ట వరకు వంతెన నిర్మాణానికి 2 కోట్ల రూపాయలను, ధర్మారం తెనుగువాడ నుండి ఎండపెల్లి ఎక్స్ రోడ్ (కొత్తపల్లి బిటి రోడ్ నుండి ఎండపెల్లి బిటి రోడ్ )వరకు బిటి రోడ్ నిర్మాణానికి 3.20 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. నిధుల మంజూరుకు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని విప్ అడ్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయరమణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 28 :** వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాపరెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని హై స్కూల్ గ్రౌండ్ లో మే1 నుండి 31మే వరకు ఉచితంగా వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులు, యువకులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7గంటల వరకు వాలీబాల్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు,విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాపరెడ్డి చరవాణి నెంబర్ 9440922296 సంప్రదించాలని తెలిపారు.

# అవార్డులు వ్యాపారంగా మార్చకూడదు

**-వెలుగు గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్**



**చురకలు ప్రతినిధి,గోదావరిఖని ఏప్రిల్ 28 :** అవార్డులు వ్యాపారంగా మార్చకుండా నిజమైన వారిని గుర్తించి అవార్డులు ఇవ్వాలని వెలుగు సామాజిక సంస్థ గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ అన్నారు. ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా ఉగాది పురస్కారాల వేడుకలు వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రధానం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, ఆదిత్య రెసిడెన్సి బ్యాంకెట్ హాల్లో, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలోని .పలు రంగాల వారికి ఆదివారం సాయంత్రం ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సంస్థ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య, స్త్రీ వైద్యురాలు లయన్ డాక్టర్, లక్ష్మి వాణి వేడుకలకు హాజరై జాతీయస్థా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం సంస్థ బాధ్యులు మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా దాతల సహకారంతో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తూ రావడం జరిగిందని తెలిపారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారందరికీ ఎలాంటి దరఖాస్తు ఫీజులు లేకుండా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తూ అవార్డుల కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ముందు ముందు తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో పాటు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండా అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, , తగరపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తగరపు శంకర్‌కు వెలుగు సంస్థ "ఫునాకోషి"జాతీయ అవార్డు

**-మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధిలో కీలక పాత్రకు గుర్తింపు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** సీనియర్ కరాటే మాస్టర్ తగరపు శంకర్ ను వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ అవార్డుతో సత్కరించింది. ప్రతి సంవత్సరం వెలుగు సంస్థ సామాజిక సేవతోపాటు సాహిత్యం సాంస్కృతిక విద్యాభివృద్ధి క్రీడా రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రతిభావంతులకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అందజేసే జాతీయ అవార్డులను 2025 సంవత్సరం ఉగాది పురస్కారాన్ని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ తగరపు శంకర్కు గిచిన్ ఫునాకోషి ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు. ఆదివారం రాత్రి నగరంలోని ఆదిత్య హోటల్లో జరిగిన వెలుగు సంస్థ ఉగాది పురస్కారాల వేడుకల సందర్భంగా జాతీయ అవార్డును అతిథులు అందజేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత కొంతకాలంగా క్రీడారంగం అభివృద్ధి కోసం తగరపు శంకర్ విశిష్ట సేవలను అందిస్తున్నాడు. మార్షల్ ఆర్ట్స్ రంగం అభివృద్ధి కూడా తనదైన శైలిలో శంకర్ కార్యాచరణ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలో మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ను ఒక వేదికగా చేసి శిక్షణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో కూడా తగరపు శంకర్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిజం రంగంతోపాటు క్రీడల అభివృద్ధికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి చత్రపతి శివాజీ మహారాజ్ జాతీయస్థాయి అవార్డును అందు కున్నారు. జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సీనియర్ కరాటే మాస్టర్ తగరపు శంకర్ ను వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు కొమురోజు శ్రీనివాస్, రంగు మల్లికార్జున గౌడ్, సదాశివుడు, బాబురావు, వడ్డేపల్లి సురేష్, కరాటే శ్రీనివాస్, పసుపులేటి శంకర్, పెద్దపల్లి యాదగిరి, మంతిని నాగరాజు, బోయబోతు రాము, కొయ్యడ శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.

# యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో సోమ వారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక్కడి యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించు కుంది. భారతావని లోనే అరుదుగా, అపురూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవి స్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అథర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్టకాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధ వారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతావని లోనే అపురూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో మాఘమాస అంతర్గత భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం,



యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాదికాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు ,సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , ప్రదీప్ కుమార్ , అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్ , సంపత్ కుమార్ , రాజగోపాల్ సిబ్బంది, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై బైఠాయించిన రైతులు

**-ధర్నాకు బిజెపి, బీఆర్ఎస్ పార్టీల మద్దతు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** సన్నపు వడ్లను లారీలోడ్ చేసి ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామశివారులోని లలిత పరమేశ్వరి రైస్ మిల్లుకు పంపగా యజమాని దింపుకోలేదు దీంతో ఆగ్రహించిన ఎల్లారెడ్డిపేట మండలం సింగారం రైతులు సోమవారం ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ కార్యాలయం ముందుకు చేరుకొని సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించారు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు రైతుల ఆందోళనకు మద్దతు తెలిపి వారితోపాటు రోడ్డుపై బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే డిఎస్ఓ వసంత లక్ష్మి,తహాసిల్దార్ సుజాత ,ఏపిఎం మల్లేషంలు రోడ్డుపై బైఠాయించిన రైతుల వద్దకు వెళ్లి ఆందోళన విరమించుకోవాలని రైతులను సముదాయించగా దోడ్డు వడ్లతో పాటు సన్నపువడ్లను కూడా అలాట్ చేసిన రైసుమిల్లు యజమానులు దింపుకునేట్లు చూడాలని రైతులు డిమాండ్ చేశారు.దోడ్డు వడ్లతో పాటు సన్నపు వడ్లను కూడా కొనుగోలు చేసి అలాట్ చేసిన రైస్ మిల్లు యజమానులు దింపుకునే విదంగా ఇంక నుండి చర్యలు తీసుకుంటామని అదికారులు హామీ ఇవ్వటంతో రైతులు ఆందోళన విరమించారు.దీంతో కామారెడ్డి సిరిసిల్ల ప్రదాన రహదారిపై వచ్చి పోయే వాహానాలు నిలిచి పోయి వాహానదారులు ఇబ్బందులు పడ్డారు. రైతులు ఆందోళన విరమించడంతో పోలీసులు వాహానాలను క్లీయర్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో రైతులతో పాటు బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు..



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ముత్తారం మండలం పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగంటి రాజేశం తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దొడ్డ బాలాజి పరమార్శించారు. వీరితోపాటు చెల్కల జితేందర్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్ల మల్లయ్య,మాజీ ఎంపిటీసి బంద సమ్మయ్య,నాయకులు చెల్కల ఓదెలు,కిషన్,ఒడ్నాల సమ్మయ్య,బత్తుల మల్లయ్య, జంగిటి తిరుపతి,ఇట్టం గట్టయ్య,బంద పోచాలు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగింది.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 28 :** గొల్లపల్లి మండలంలోని చందోలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా తూకం జరిగిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని ఆదేశించారు. నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు తూకం త్వరగా వేసి ధాన్యం మిల్లుకు పంపించవలసిందిగా సూచించారు. ట్యాబ్ ఎంట్రీపూర్తి చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, తహాసీల్దార్ వరందన్,సీఈవో హఫీజ్ పాషా, వరి ధాన్యం సెంటర్ ఇన్చార్జి, రైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మాటలన్నీ సత్య దూరమైన మాటలే

**-బస్సుల్లో మహిళలు జుట్లు జుట్లు పట్టుకుని కొట్టుకుంటున్నారని కెసిఆర్ వ్యగ్యంగా మాట్లాడడం సరికాదు క్షమాపణ చెప్పాలి -బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** వరంగల్ సభలో నిన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిన మాటలన్నీ సత్య దూరమైన మాట లేనని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం గుంటపల్లి చెరువు తండా,బాకూరుపల్లి తండా, దేవుని గుట్ట తండా గ్రామాలలో జై బాపు,,,, జై భీమ్,,,, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే మహిళలు సంతోషం వ్యక్తపరుస్తూ బస్సుల్లో ప్రయాణం చేస్తూ వారి వారి పనులు చేసుకుంటుంటే బస్సుల్లో మహిళలు జుట్లు జుట్లు పట్టుకుని కొట్టుకుంటున్నారని కెసిఆర్ వెగ్యంగా మతి తప్పి మాట్లాడడం సరికాదని మాజీ సీఎం కేసీఆర్ మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగం చూస్తే నిజంగా నవ్వులపాలు అయ్యే విధంగా ప్రసంగం ఉందన్నారు.40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏమైనా సలహాలు సూచనలు ప్రభుత్వం ఏ విధంగా నడవాలి అనే సలహాలు సూచనలు ఇస్తాడనుకుంటే కేవలం 45 నిమిషాల లోపే ప్రసంగానికి ముగింపు పలికాడన్నారు.రైతన్నలను కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమో చేసినట్లు వారిని ఉద్ధరించినట్లు మాట్లాడు చూస్తుంటే రైతులు నవ్వుకుంటున్నార న్నారు.మీ హయాంలో వడ్ల కొనుగోలు చేసినప్పుడు క్వింటాల్కు ఐదు కిలోల నుంచి పది కిలోల వరకు కట్ చేసి రైతులను దోసుకున్నారు అయినా మిమ్మల్ని అడిగే నాథుడే లేరు అవన్నీ ఏమైనాయి బిఆర్ఎస్ మండల జిల్లా స్థాయి నాయకులు కమిషన్లకు అలవాటు పడ్డారని ఆయన ఆరోపించారు.సన్న వడ్లను పండించే రైతులను ప్రోత్సహించడానికి రేవంత్ రెడ్డి సర్కార్ క్వింటాల్కు 500 రూపాయల చొప్పున రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో అట్టి డబ్బు జమ చేస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.బాధపడుతున్న,,,, బాధపడుతున్న,,,,,అని పదేపదే కేసీఆర్ మాట్లాడడం చూస్తుంటే తెలంగాణ ప్రజల కోసం రైతుల కోసం కాదు కెసిఆర్ అధికారం కోల్పోయి కొడుకు కేటీఆర్ కోసం అల్లుడు హరీష్ రావు కోసం బిడ్డ కవిత కోసం బాధపడుతు న్నట్లు ఉందని ఎద్దేవ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు రైతులను రెచ్చగొడుతూ ధర్నాలు చేయిస్తున్నారని వారు విమర్శించారు, రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయ కుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు వడ్లతో పాటు సన్నవడ్లను కూడా ప్రభుత్వం ప్రకటిం చిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు.గత ప్రభుత్వం లాగా రైతులను నష్టపరిచే దోపిడీ చేసే ప్రసక్తేలేదని వారు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి చేస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా వార్డు మెంబర్లుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీలన్నీ ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోం దన్నారు.జై బాపు,,,జై భీమ్,,, జై సంవిధాన్,,,,,కార్యక్రమం గురించి వారు ప్రజలకు వివ రించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్, గణపతి నాయక్ శెట్టిపల్లి బాలయ్య సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి,రవి గుప్తా, గుర్రపు రాములు,అంజిరెడ్డి, రమేష్ గౌడ్, మిరియకార్ చందు,ఎల్లాగౌడ్, సత్యనారాయణ కొండేరాజు బుచ్చగాడు గంట అంజయ్య గౌడ్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాజ్ బాబా గుంటపల్లి చెరువు తండా గ్రామపంచాయతీలో గుంటపెల్లి చెరు వుతండలి గ్రామ శాఖ అధ్యక్షులు రవి మాలోత్ భూక్య దేశాయ్ గణేష్ తదితరులు బాకూర్పల్లి తండా గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ సింగ్ నాయక్ రావత్ సునీత మాలోత్ పుల్లయ్య అజ్మీర హరీష్ రావత్ బాలయ్య తదితరులు దేవుని గుట్ట తండా గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ భూక్య చందర్ బానోత్ ప్రసాద్ కిషన్ భూక్య రాంపాల్ శివ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేజిక్ రాజాకు అరుదైన గౌరవం

**-పల్నాడులో సన్మానం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** 'ఖని' కళాకారుడు మేజిక్ రాజాకు ఆంధ్రప్రదేశ్ లో అరుదైన గౌరవం దక్కింది. పల్నాడు జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్ లో ఆదివారం జరిగిన పల్నాడు మేజిక్ ఫెస్టివల్ -2025 కు రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించి తన సమయస్ఫూర్తి, ఛలోక్తులతో కార్యక్రమాన్ని ఆద్యంతం రక్తి కట్టించి సభికుల అభినందనలందుకున్నారు. అలాగే కరీంనగర్ కు చెందిన మెజీషియన్ నరేన్ లెక్చర్ కమ్ డెమానిస్ట్రేషన్.. సీనియర్ల ప్రశంసలందుకుంది. కాగా రాజా, నరేన్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యతిరాజ్ ను అతిథులు, నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ఫోటోతో కూడిన జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అసోసియేషన్ వ్యవస్థాపకులు జేవిఆర్, అధ్యక్షులు వై.బాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, కోశాధికారి పి.నాగేంద్ర ప్రసాద్, సీనియర్ మెజీషియన్లు డాక్టర్ బోస్, డాక్టర్ ఎస్. మనోహర్ రావు, డాక్టర్ ఆర్యల్, ఆలీ, ప్రదీప్ రంగ్రేజ్, రఘు బాబు, సామల వేణు, శ్యామ్, క్రాంతికార్, కేబీ విరాట్ వాలా, గౌస్, కే.విజయ్ కుమార్, టైగర్ మహ్మద్, ఎన్ఆర్ కరెంట్, మధుబాలతో పాటు ఖని కళాకారులు మేజిక్ హరి, చంద్రపాల్, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి సుమారు మూడు వందల మంది ఇంద్రజాలికులు పాల్గొన్నారు. కాగా మేజిక్ రాజాకు ఈ అరుదైన గౌరవం దక్కడంపట్ల స్థానిక కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## రక్తదాతకు మానవత వెలుగు అవార్డు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎనిమిదవ కాలనీకి చెందిన కటుకూరి శంకర్కు మానవత వెలుగు అవార్డును సురభి శ్రీధర్ అందజేశారు.శంకర్ 23 సార్ల రక్తదానం చేసి ప్రాణదాతగా ఉండడంతో అతనికి ఈ అవార్డును వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సురభి శ్రీధర్ అందజేశారు. అలాగే శంకర్ వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ప్రజలకు తన వంతుగా సహాయం చేస్తారు. గోదావరిఖనిలో నిర్వహించిన ఉగాది పురస్కారం 2025 మానవతా వెలుగు అవార్డు ఆయనకు వరించింది. ఈ కార్యక్రమంలో పెద్దంపేట శంకర్, డాక్టర్ వాణి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రామ్ కిషన్ రావు , తోపాటు పలువురు పాల్గొన్నారు. కాగా కట్కూరి శంకర్ కు అవార్డు రావడం పట్ల ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోచంపల్లి గురుకుల బాలికలను అభినందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 28 :** ఇటీవల వెల్లడించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి లో ర్యాంకులు సాధించిన మానకొండూర్ మండలం పోచంపల్లి గ్రామం లోని మోడల్ స్కూల్ విద్యార్థినులు పిల్లి అంజలి, బాకారపు రక్షితలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు.పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి సోమవారం ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు కార్యాలయానికి వచ్చిన అంజలి, రక్షితలు ర్యాంకులు సాధించడంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ హర్షం వ్యక్తం చేస్తూ సదరు బాలికలను అభినందించారు.వేర్వేరు గ్రూపుల్లో అంజలి 500 మార్కులకుగాను 492, రక్షిత 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించడం సంతోషకరమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. కష్టపడి చదివి మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని,తద్వారా భవిష్యత్ లో ఉన్నతంగా ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, గన్నేరువరం, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కోంద్ర సురేష్, శ్రీనివాస్ గౌడ్, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాచర్ల అంజయ్య, కొత్త తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,ఇంచార్జీలు బి.శ్రీనివాస్, తిరుపతిగౌడ్, శ్రీరాం శ్రీనివాస్, డాక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :**

మంథని ఆర్యవైశ్య సంఘ నాయకులను మంథని మాజీ కోఆప్షన్ సభ్యుడు జమీల్ సోమవారం సన్మానించారు.తెలంగాణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమీల్ అహ్మద్ నివాసంలో ఏర్పాటు చేసినటువంటి తేనేటి విందుకు హాజరైన మంథని ప్రచారం మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు ,అలాగే నూతనంగా ఎన్నికైనటువంటి మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎల్లంకి వంశీధర్ ని మరియు గౌరవ అధ్యక్షులుగా వొల్లాల సత్యనారాయణ ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది.సన్మానించిన వారిలో మైనారిటీ పెద్దలు ఖాజా మొహియుద్దీన్ (మలేరియా బాబు భాయ్),సర్దార్ ఖాన్ ,ఎండి . వసియుద్దీన్ గారు ,ఎండీ.వలి ఉన్నారు. ఈ కార్యక్రమములో మంథని మండల మైనార్టీ అధ్యక్షులు అలీమ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఎజాజ్, మహబూబ్ ,హనీఫ్ ,ఎండీ.ముజీబ్, ఆఫ్రోజ్,యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత ఎండీ.ఖాజా మొయినుద్దిన్ ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీకి చివరి రెండు రోజులు మాత్రమే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** ఎల్ ఆర్ ఎస్ ఫీజు రాయితీ తో చెల్లింపునకు ఈనెల 30వ తేదీ చివరి రోజు అని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ తెలిపారు.కాగా ఈ రెండు రోజుల్లో 25% రాయితీతో ఎల్ ఆర్ ఎస్ చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఎల్ ఆర్ ఎస్ చెల్లించిన వారు వెంటనే రెండు రోజుల లోపల చెల్లించి రాయితీ పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సామాజిక సేవా రంగంలో ఉగాది 2025 జాతీయ పురస్కారం

**-మానవత వెలుగు అవార్డు గ్రహీత ధార మధు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** రామగుండం కార్పొరేషన్ లోని గోదావరిఖని మార్కండేయ కాలనిలో ఆదిత్య రేసిడెన్సి బ్యాంకెట్ హాల్లో, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రలలోని పలు రంగాల వారికి ఆదివారం సాయంత్రం 2025 ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం జరిగినది. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం, ఇద్దులాపూర్ గ్రామంకు చెందిన తెలంగాణ గురు కులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి



పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దార మొందయ్య (మధు కు) జాతీయ పురస్కారాల మహెూత్సవ సన్మాన పత్రం మరియు సామాజిక సేవా రంగంలో జాతీయ గౌరవ పురస్కారం మానవత వెలుగుఅవార్డుతో సత్కరించడం జరిగింది. సేవా రంగంలో కృషి చేసినందుకు ధార మధు ని హృదయ పూర్వకంగా అభినందిస్తు, ఈ కృషి నిరంతరం కొనసాగాలని ఇంకా ఎన్నో అద్భుతాలను ఆకాంక్షిస్తు, విజయాలను సాధించాలని అన్నారు. కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సలహాదారులు లయన్ డాక్టర్, కె రాజేందర్, సంస్థ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నర్సయ్య, స్త్రీ వైద్యురాలు లయన్ డాక్టర్ లక్ష్మి వాణి లు హాజరై అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అనం తరం సంస్థ బాధ్యులు మాట్లాడుతూ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ గత 16 సంవత్సరాలుగా దాతల సహాకారం తో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమా లను చేస్తు రావడం జరిగిందని తెలిపారు.

# అంతర్జాతీయ కార్మికుల సంస్మరణ దినం

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 28 :** చనిపోయిన వారిని స్మరించుకుందాం బ్రతికున్న వారికోసం పోరడదాం ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ మట్లాడుతూ వివిధ గల్ఫ్ దేశల లో తెలంగాణ గల్ఫ్ కార్మికులు 88 లాక్షలొ పనిచేస్తున్నారు అని అన్నారు. అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవ సందర్భంగా చనిపోయిన వారిని స్మరించుకుందాం బ్రతికున్న వారికోసం పోరాడుదాం అనే నినాదంతో అబూ ధాబీ సమావేశం అయ్యారు, ఈ కార్యక్రమంలో రాజాగౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన



ను%శీ%డి ఇప్పటి వరకు 2010 కి పైనే గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాలలో చనిపోయిన శవపేటికలు హైద్రాబాద్ కు రావడం జరిగిందనీ వారి కుటుంబాలను అని విదాల ప్రభుత్వాము, ఆదుకోవాలని గల్ఫ్ నుండి ఇంటికి తిరిగి వచ్చిన వలస కార్మికులకు ప్రభుత్వం తరపున పునారివస పునారికేతనకి తోడ్పడాలని కోరతున్నమన్నరు, సీఎం రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు, అని రాజా గౌడ్ అన్నారు. రె%శీ%డు విడతల ప్రభుత్వం రూ. 3.3 కోట్లు ఎక్స్ గ్రేషియా మరియూ రూ. 5.15 కోట్లు, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచన మేరకు గల్ఫ్ మృతుల వారసులకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియాను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారని గల్ఫ్ దేశాలలో ఉన్న తెలంగాణ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం కు గల్ఫ్ దేశాల్లో ఉన్న 15 లక్షల కార్మికుల తరపున ధన్యవాదాలు తెలుపుతూన్నట్లు రాజాగౌడ్ అన్నారు. కార్యక్రమంలో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్, సతోష్ ,పి, రఘు, కె, శ్రీనివాస్, డి, రమేష్ ప్రమోదు, రవి, విరెదరు, నరేష్ గల్ఫ్ కార్మికులు పాల్గోన్నారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు



**-రెండు వేర్వేరు ఘటనల్లో పోలీసుల అదుపులో 8మంది**

**-రూ. 17875 నగదు, 8 మొబైల్స్ స్వాధీనం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైతాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై, జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీ నగర్ లో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సోమవారం సీసీఎస్ పోలీసులు దాడి చేసి రెండు ఘటనల్లో 8 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 17,875 నగదు, 8 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో సిసిఎస్ ఎస్.ఐ రవీందర్, కానిస్టేబుళ్లు రమేష్, ఆఫ్రోజ్ కమలాకర్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుంది



**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలో గీత విద్యాలయం గ్రౌండ్ లో జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం, ఎన్ఆర్ఐ గంగ పుత్ర ఆధ్వర్యంలో గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ 2025 ముగింపు కార్యక్రమంలో పాల్గొని విన్నర్ కోరుట్ల, రన్నర్ జగిత్యాల టీమ్ లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం, మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం పెంపొందుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,నాయకులు అడువాల లక్ష్మణ్ అరవింద్, ఆరుముల్ల పవన్, మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, తిరుపతి, రాజేశం, నాయకులు, క్రీడా కారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**-ఆర్.జీ- త్రీ, జి.యం**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 : వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్.జీ-3 & ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు తమ పేర్లను క్రీడల సమన్వయకర్త కె.నరసింహారెడ్డి, సెల్ నెంబర్ 9440560259 వద్ద నమోదు చేయించుకోవాలని అన్నారు.

## మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 28 :** మల్లాపూర్ మండలంలోని సిరిపుర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సోమవారం ఏవో లావణ్య చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోగా అర్హులైన నిరుపేదల నుంచి వివరాలను సేకరిస్తున్నారు. పలువురి సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, సోమ నాగార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భర్తపై కోపంతో రాక్షసిలా మారిన కన్నతల్లి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** జగిత్యాల పట్టణ కేంద్రంలోని తులసి నగర్ కు చెందిన శ్రీపెల్లీ రమ అనే మహిళ తన మూడేళ్ల బాబును ప్రతిరోజు విచక్షణ రహితంగా కొట్టడంతో ప్రక్కనే ఉన్న ఇంటి వారు వీడియో తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సఖి సెంటర్ కు ఆ మహిళను, బాబును అప్పగించారు. అయితే రమకు తన భర్తకు పెళ్లి అయిన నాటి నుండి మనస్పర్ధలు ఉన్నా కారణంగా గత కొన్ని రోజులుగా ఇలా ప్రవర్తిస్తుందని రమ తల్లిదండ్రులు తెలిపారు. రమకు పలు మార్లు బాబును కొట్టొద్దని చెప్పిన అదే విధంగా ప్రవర్తిస్తూ మానసికంగా తన భర్తపై ఉన్న కోపాన్ని బాబుపై చూపుతుందని రమ కుటుంబ సభ్యులు తెలిపారు.

# శాతవాహన చారిత్రక కళోత్సవాల ఊసేది?

**-భావితరాలకు మన చరిత్ర తెలిసేదెలా?**
**-తెలంగాణ రాష్ట్రానికే తలమానిక మైన శాతవాహనుల రాజధాని "కోటిలింగాల"ను పట్టించుకోరా?**
**-శాతవాహనుల చారిత్రక సాంస్కృతిక కళావైభవాన్ని చాటిచెప్పాల్సిన అవసరం లేదా?**
**-కోటిలింగాల శాతవాహన రాజధానిలో మ్యూజియం ఏర్పాటు చేయాలి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 28 :** కరీంనగర్ ఉమ్మడి జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శాతవాహనుల రాజధానిగా పురావాస్తు శాఖ త్రవ్వకాల్లో లభించిన ఆధారాలతో చరిత్రకారులు గుర్తించి 45 సంవత్సరాలు గడిచినా,ప్రపంచ వ్యాప్త శాతవాహన చరిత్రకు ఉమ్మడి కరీంనగర్ పుట్టిల్లుగా తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన కోటిలింగాల గోదావరి తీరంలో 105ఎకరాల్లో దీర్ఘచతురస్రాకారంలో కోట నిర్మించుకొని శాతవాహనుల మొదటి రాజు శ్రీముఖుడు ఇక్కడినుండే దక్షిణ భారతంలోశాతావాహన సామ్రాజ్యాన్ని స్థాపించినట్లుఆధారాలు లభించినా, కోటిలింగాల శాతవాహన రాజధానిగా చరిత్రపుటల్లో కెక్కినా, ఇప్పటి వరకు దీనిని పట్టించుకునే నాతుడే కరువయ్యాడు.కనీసం కోటిలింగాల లో పురావస్తుశాఖ త్రవ్వకాల ఆనవాళ్లు, ఆధారాలను చారిత్రక అభిమానులకు అందుబాటులో ఉంచే చర్యలు చేపట్టక పోవడం విచారకరం.ఇక్కడ మరిన్ని త్రవ్వకాలు చేపడితే పెద్దఎత్తున శ్రీముఖుడి చరిత్ర ఆధారాలు లభిస్తాయని కేంద్రప్రభుత్వానికి పురావస్తు శాఖ విన్నవించినా పట్టించుకోక పోవడంతో నిర్లక్ష్యంగా వదిలేశారు.శాతవాహనుల మొదటి రాజు శ్రీముఖుడి ఆధారాలు ఇక్కడ తప్ప ఎక్కడా లభించక పోవడంవిశేషం,ఇక్కడి గోదావరి నుండే వ్యాపార,వాణిజ్య,రవాణా సౌఖర్యం రాజ్య స్థాపన జరిగినట్లు చారిత్రక ఆధారాలు లభించాయి,విదేశాలవరకు వీరు రవాణా కొనసాగించారు. వెల్గటూర్ మండలం పాశిగామా వద్ద పాలరాతి బౌద్ధస్తూపం, పెద్దపల్లి జిల్లా ధూలికట్ట వద్ద బౌద్ధ స్తూపాలు శాతవాహన కాలంనాటివేకావడం విశేషం. పాశిగామ వద్ద పాలరాతి బౌద్ధ స్తూపాన్ని రోడ్డు నిర్మాణంలో భాగంగా రాత్రికి రాత్రే ఇర్కాన్ కంపెనీ వారు మొరంమట్టి పేరుతో గత 26 సంవత్సరాల క్రితం ఈ స్తూపాన్నికూలదోసినా నాడు పట్టించుకోనిపరిస్థితి.కోటిలింగాల చుట్టుపక్కల చాలావరకు శాతవాహన ఆధారాలు, శాశ నాలు లభించాయి. కోటిలింగాల లో శ్రీముఖుడు నిర్మించిన శాత వాహన కోట భూగర్భంలో కలిసిపోయిన తర్వాత అక్కడగ్రామం ఏర్పడి వ్యవసాయం చేసుకుంటూ ప్రజలు జీవించడం,ఇదే ఈశాన్య కోట బురుజు పై కోటేశ్వరస్వామి ఆలయం నిర్మింపబడి నట్లుస్పష్టమౌతుంది.వ్యవసాయ పనులు చేసేటప్పుడు భూమిలో లభించిన రాగి,సీసం నాణాలు లభ్యం కావడం మూలంగా ఇక్కడి శ్రీముఖుడి శాతవాహన చరిత్ర వెలుగు చూసింది .ఇంతటి ప్రపంచవ్యాప్త శాతవాహన చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోటిలింగాల ప్రాంతాన్ని పట్టించుకొని అభివృద్ధి చేయకుండా, శాతవాహన సామాజిక, సాంస్కృతిక, కళావైభవాన్ని భావితరాలకు అందించకుండా నిర్లక్ష్యం చేయడం విచారకరం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గత 17 ఏళ్ళ క్రితం శాతవాహన ఉత్సవాలు జరిపారు.అయినా అక్కడ కోటిలింగాల రాజధానికి సంబందించిన చరిత్రను జిల్లా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోయారు. కేవలం సాంస్కృతిక కార్యక్రమా లకే ప్రాధాన్యతనిచ్చారు. కాని కోటిలింగాల ప్రాంత చారిత్రక అభిమానులు అడిగే వరకు శాతవాహన రాజధాని కోటిలింగాలలో అప్పుడు కళోత్సవాలు నిర్వహించ లేదంటే శాతవాహన రాజదాని పరిస్థితి అర్థం చేసుకో వచ్చు. ఇప్పటికైనా ప్రతియేట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శాతవాహన కళోత్సవా లు నిర్వహించి, కోటిలింగాల శా తవాహన రాజధానిని అభివృద్ధి చేసి చారిత్రక ఆధారాలతో మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా ధర్మపురి నియోజక వర్గం లో శాతవాహన రాజధాని కోటిలింగాల ఉండడం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ సంబంధిత అధికారుల తో సంప్రదించి అభివృద్ధిచర్యలు చేపట్టాలని ఈ ప్రాంత చారిత్రక అభిమానులు కోరుతున్నారు.

## పహల్గాం మృతులకు సంతాపం

# ప్రకటించి మేడే నిర్వహించుకోవాలి

**-ఏఐటియు సి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :**
సింగరేణి సంస్థ ఆర్జీ 3 పరిధిలోని ఏఎల్పి లో జరిగిన గేట్ మీటింగ్లో ఏ ఏ టి యు సి జనరల్ సెక్రెటరీ కె రాజ్ కుమార్ మాట్లాడుతూ పెహల్గాం మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించి మే డే కార్మికుల దినోత్సవం అన్ని కార్మిక సంఘాలు మే డే ఉత్సవంలో పాల్గొని ర్యాలీలు తీసి అమరులకు నివాళులర్పించాలని రాజ్ కుమార్ పేర్కొన్నారు.మే 20 జరగాల్సిన టోకెన్ సమ్మను అన్ని కార్మిక సంఘాలు జయప్రదం చేయాలన అసంఘటిత కార్మికులకు మినిమం వేజెస్ ఇవ్వాలని కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ట్రేడ్ మెన్ మైనింగ్ స్టాఫ్ సూటబుల్ జాబ్ ఇంప్లిమెంటేషన్ చేయాలని డిమాండ్ చేశారు.అందరికీ ఉన్నత విద్య అందించాలని సి బి. ఎస్ ఈ అందరూ యువ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఏ ఎల్ పి కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలు వేరుపరచాలని కో రారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్ బ్రాంచ్ సెక్రటరీ మందర రామచంద్రారెడ్డి (ఎం ఆర్ సి రెడ్డి) ఏఎల్పి ఫిట్ సెక్రటరీ గంగాధర్ ఓసి టు సెక్రటరీ వెంకటస్వామి సి ఎస్ పి అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ ఓ సి వన్ అసిస్టెంట్ సెక్రటరీ మల్లేష్ శ్రీనివాస్ ఏ ఎల్ పి ఫిట్ కమిటీ మైనే కమిటీ జిఎం కమిటీ సభ్యులు మైండ్ డెలిగేట్స్ పాల్గొని గేట్ మీటింగ్ విజయోత్సవం చేసినారు.

# మృతుని కుటుంబానికి మిత్రబృందం 10 వేల ఆర్థిక సహాయం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 28 :** జీవనోపాది కోసం వెళ్లి సౌదీ అరేబియాలోఇటీవల ఆక్సిడెంట్ లో మృతి చెందిన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట కు చెందిన బూట్ల రాజేందర్ కుటుంబాన్ని సోమవారం 2007-08 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రబృదం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ రూ,లు 10 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచింది.ఈనిరుపేద కుటుంబా నికి దాతలు ఆపన్న హస్తం అందించి ఆదుకోవాలని వారు కోరారు.



# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



**-ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-209 దరఖాస్తుల స్వీకరణ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 36, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 26, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ శాఖకు 13చొప్పున, తహసిల్దార్ కోనరావుపేట, తంగళ్ళపల్లికి 11 చొప్పున,సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయానికి 8,ఎస్పీఆఫీస్, తహసిల్దార్ ముస్తాబాద్కు ఏడు చొప్పున, ఆయా ఇతర శాఖలు, విభాగాలకు కలిపి మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి.ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి,ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : డీసీఓ.మనోజ్ కుమార్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలం లో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవా రం జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్ జితేందర్ రెడ్డి లు సందర్శించి పరిశీలించారు.దాన్యం కొనుగోళ్ల ను వేగవంతంచేయాలని,ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తిచేసి రైతుల ఖాతాలో వెంటనే డబ్బులుజమ చేయాలని సంఘ కార్యదర్శిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ కె,నాగసంకీర్త్ సంఘ కార్యదర్శి ఎస్, పూర్ణచం దర్, స్టాప్ అసిస్టెంట్ ఎన్ అనిల్, సబ్ స్టాప్ వి, సంతోష్ రైతులు పాల్గొన్నారు.

# బైక్ పై నుండి జారీ పడి మహిళ మృతి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 28 :** మెట్పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ వడ్డెర కాలనీకి చెందిన దండుగుల లస్మవ్వ(44) సోమవారం సాయంత్రం సమయంలో అదే గ్రామంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి జారి పడింది.దీంతో స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగ అప్పటికే లాస్మవ్వ మరణించినట్లు వైద్యులు తెలిపారు.ఆమె మరణ వార్తతో కుటుంబంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి.దండుగుల లస్మవ్వ కు భర్త నర్సయ్య, ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నారు.